# Sri Venkateswara Co.,

## Book-Sellers & Publishers, GUNTUR.

ఈ గుంటూరు పట్టణమునందు శ్రీ వేంకటేశ్వర కంపెని అను పేరుతో బుక్కు-షాపు నొకటి స్థాపించినాము. ఇచ్చట స్వరాజ్యపుస్తకములు అన్ని దొరకును మావద్ద రామా అండ్ కో వారి బుక్కులు, ఆనంద, కుమార, సరస్వతి మొదలగు వాచక పుస్తకములు, వావిళ్ల రామస్వామిశాస్త్రులుగారి అన్నిరకముల పుస్తకములు, ధర్మవరం కృష్ణమాచారి, చిలకమర్తి లక్ష్మీనరసింహంగార్ల నాటకములు, నవలలు, ఇతరనాటకములు నవలలు, ప్రబంధములు, హరికథలు, ఉపాధ్యాయుల రిజష్టర్లు, స్టేషనరీ సామానులు అన్నియు దొరకును. ధరలు చాల సరసము వర్తకులకు ఉపాధ్యాయులకు అర్డర్లు పట్టి కమీషను ఇయ్యబడును.

శ్రీయుత బలిజేపల్లి లక్ష్మీకాంతకవి విరచిత

౧ సత్యహరిశ్చంద్రీయము — పెక్కు నాటకసమాజములచే నాడబడి ఆంధ్రలోకమున కీర్తిగాంచిన నాటకరత్నము.

గ్లేజు ప్రతి రు. 1-4-0.
రఫ్ ప్రతి 1-0-0.

౨ సాత్రాజితీయము — శృంగారరసప్రధానమై మనోహరములగు పద్యములు గల ప్రసిద్ధనాటకము గ్లేజు ప్రతి రు 1-0-0 రఫ్ ప్రతి 0-14-0. ఈ రెండు నాటకముల కాపీరైటు మాదిగనుక మాకు వ్రాసినగాని లభించవు.

3 చిత్రమాధనము — శ్రీ దంటు సుబ్బావధాని కవికృతము, షేక్స్పియర్ 'కామెడీ ఆఫ్ ఎరర్సు' ననుసరించి వ్రాసిన చమత్కారమైననాటకము కథలోని చమత్కారము చదివినగాని తెలియదు. మంచికాగితములు ప్రతి రు. 0-12-0.

నే నీ 'రసపుత్రకదనంబును' రచించి దాదాపుగా దాల్గువత్సరము లైనది. ఇందుఁ గొంతభాగము బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము పంతులుగారిచే రచింపఁబడిన 'హేమలత' యను నవల ననుసరించియు శేషంబును శ్రీయుత బండారు అచ్చమాంబగారిచే వ్రాయఁబడిన అబలాసచ్చరిత్రమాల యందున్న 'పద్మిని' యను కథ ననుసరించియు వ్రాసితిని.

బాలుండను, అదిగాక సంస్కృతాంధ్ర పాండిత్యము లేనివాఁడను నాచే రచియింపఁబడిన యీ కావ్యంబునందు లోపము లసంఖ్యాకంబులై యుండుట తథ్యంబుగాన నాల్గువత్సరంబుల నుండియు ముద్రింపనైతిని గాని వాక్చాతుర్యనైపుణ్యములగు పెద్దవారలకు బాలురయొక్క వచ్చియు రాని ముద్దుపలుకు లత్యానందం బొనగూర్చునట్లు పండితోత్తములగు వారలకు నన్నుఁబోలు బాలురయొక్క వచ్చియు రాని కవిత్వం బానందదాయకమగునని దృఢవిశ్వాసంబు గల్గి యుండుటకతంబునను, నా సహాధ్యాయులగు కొందఱు బాలుర ప్రోత్సాహంబునను, నే నీ రసపుత్రకదనంబునందుఁ గొన్ని మార్పులఁ జేసి నా బాల్యంబునుండియు నాకు మిత్రుండగు గుండు వెంకటలింగము గారి ధనసహాయంబున దీనిని ముద్రింపఁగలిగితిని.

నాయందుఁ గరుణవహించి యీ కావ్యంబునం గల లోపంబుల సవరించి నన్నుఁ గృతార్థుం జేసిన బ్రహ్మశ్రీ కుంరాడ దుర్గానాగేశ్వరశాస్త్రుల గారికిఁ గృతజ్ఞతాపూర్వకముగా ననేక నమస్కారంబు లాచరించుచున్నవాఁడ. ఇది నా ప్రథమోద్యమము గాన నిందుఁ గల లోపంబుల మన్నించుటకు మిమ్ము బ్రార్థించుచున్నవాఁడ.

ఇట్లు విధేయుఁడు,

కొ॥ పసల్లి లక్ష్మణవెంకటశాస్త్రి.



# దస్తావేజులమతలబి.

క్రొత్తప్రతులు ముద్రించినారము.

ఇందు, 1 ముఖ్యాంశములు, 2 గమనించవలెసిన విషయములు, 3 విక్రయ 4 తాకట్టు 5 రద్దు 6 పాళ్ల విభజన 7 తీర్మానము 8 మరణశాసన 9 పవరాఫ్ అట్టర్నీ 10 సెటిల్మెంటు 11 గిరాయింపు 12 దాన 13 దత్తత 14 కవులు కబోలీయతు 15 ఖరారునామా 16 ప్రామిస్సరు 17 సవరణ 18 హామీ 19 మనవర్తి 20 ఫారిఖత్తు 21 వ్యాపార సంబంధ లేక వర్తక సంబంధ 22 పంచాయతి 23 క్రిమినలు 24 సివిల్ 25 వివిధములగు కోర్టు సంబంధ 26 రిజష్టరేషను విషయములగు ముఖ్యాంశములకు దస్తావేజులలో ఒక్కొక్క రకమునకు అనేక మతలబులతో క్రొత్తగా తయారు చేయబడి గ్రంథము ప్రయివేటు వకీళ్లు వకీళ్ల గుమాస్తాలు క్రొత్తగా దస్తావేజులు వగయిరాలు వ్రాయనేర్చువారలకు ఇది అత్యంత ఉపయోగము. దీని విషయము వ్రాసిన చాలదు వక కాపీకు ఆర్డరు ఇచ్చి చూడుడు. దస్తావేజులు చాలా కాలము వ్రాయుటలో నిపుణులయిన వారలు గూడా చాలా రకముల దస్తావేజులు వ్రాయుటకు మతలబులు తెలియని వారలు గలరు. అవిఅన్నియు ఇందుగలవు. ఇందు కొత్తరూల్సుప్రకారం కోర్టుఫీజు స్టాంపు డ్యూటి, రిజిష్ట్రారు ఆఫీసు ఫీజులు గలవు.

వెల పోష్టేజి గాక రు 1—0—0

పోష్టేజి సహా 1—6—0

వలయువారలు.

టి. సేతుమాధవరావు బ్రదర్సు

గుంటూరు

అని వ్రాయవలెను.

కతిపయ తురకలఁ గొల్చుట కతిపయ దేశ
భాష నేర్చుచు నెల్లరు వ్యగ్రులైరి ॥
తే॥ గీ॥ అకట! పురుషులు పారతంత్ర్యాభిలాషు
లగుటచే స్త్రీల స్వాతంత్ర్య మణఁగుసంటె
స్త్రీలస్వాతంత్ర్య మడఁగుట చేతవారి
కెల్ల నుత్తమవిద్య నశింపవలసె ॥
(ప్రవేశము) భీమసింగు, చింతాక్రాంతుండై

పద్మిని— నాథా! (లేచి)

చ॥ దినదిన ముండుసన్నిముఖు తేజము నేఁడుఁగనంగరాదు కా
రణ మరయంగలేను రణరంగమునం గలవార్తలన్నియున్
మనమునఁ దల్చి యిట్టు లసమానవిచారపయోధి మున్గి రో
యని రసపుత్రశూరులు జయంబున మ్లేచ్ఛుల నోడఁజేసిరా!

భీమ— కాంతామణీ!

తే॥ గీ॥ జయము నందంగలే దపజయము నంద
లేదు మాసము లారుగా మ్లేచ్ఛకోట్లు
దుర్గమునుబట్ట యత్నించె క్షుదకు రాయ
భార మంపెను వసి చక్రవర్తిమాకు ॥

పద్మి— మనోహరా! మీరా రాయభారంబునకంగీకరించితిరా!

భీమ— (ఆత్మగతము) దైవమా! చిక్కనబెట్టితివే! ఈపెకు రా యభారం బంగీకరింప లేదనిన మఱల యుద్ధంబు జరుగునని మిన్నకుండును అంగీకరించితిమని చెప్పిన రాయభారం బెద్దియో యడుగును. రాయభారంబుఁ దెలియఁజేసిన నేమి యసందర్భము వచ్చునో (ఆలోచించి) ఎట్లును జెప్పక తప్పదు. (ప్రకా

వంతులగు భవత్ప్రియ తనూజులను నిశ్శాంత సంతోషస్వాంతుండనై పరిపాలించు దశ నేఁటితో సరియేనా? పుట్టువుం దొట్టి భవదశేషకరుణా దత్తసర్వ సస్య ఫలంబుల ననుభవింపుచు మాతృరక్షణ పరాయణ వీరుఁడాంకితుఁ డనగుట యీదినంబుతో సరియేగదా? నేత్రోత్సవదాయకంబులగు నీశాఖోపశాఖలు సుమపల్లవఫలకలితంబులగు నానావిధ మహీజ సందోహవృక్షోద్యానవనంబులందు విహరింపుచు నిరంతరముఁ గుతూహలుండనగుట నిక ముందు నేను నోఁచుకొనలేదుగదా? హా! నిన్నుఁ గని ముదంబందు నేత్రయుగ్మంబు దుర్మార్గుండైన చక్రవర్తి తీయనుండెను సుమా! నవరత్నస్థాపితంబగు కోటీరంబు ధరియించు నీశిరము నేఁడా ముష్కరతల వరుల కరవాలంబులకు గురియగునా?

హా! పద్మిని! నీ యధర మందస్మితంబగు నీముఖారవింద మరందంబు గ్రోలుట కిఁక నే నోఁచుకొనలేదు సుమా! భవద్వియోగానల సంతప్త మానసుండనై నే నిబిడాంధకార బంధురంబగు చెఱసాలలో వసటనొందు దుర్వార్తనాకర్ణించి యెంతసంతాపఁ బడుచుంటివో గదా! హా! పతివ్రతామణీ!

పద్మిని! శ్రవణానందసంధాయకం బగు నీమృదుమధుర భాషణంబులచే సముదానందకందళిత హృదయారవిందుండ నగు భాగ్యం బీనాఁటితో సరిగదా? ఏముష్కరుండు నీదివ్య సుందర విగ్రహ ప్రతిబింబ సందర్శనోద్భవ కామోన్మాద పిశాచ గ్రస్తుండయ్యెనో యాదుర్గుణాంధునిచే నీప్రియభర్త మృత్యు దేవతా వశీకృతుండుగాఁ జేయఁ బడినఁ దత్పతి వియోగ దుఃఖవార్ధిఁ దరియించుటకు నీకొండు సాధనంబు లేదుగదా! ఛీ! యేమి బేలనై వడి వాపోవుచుంటిని! ఓరీ! ఘాదుమా! ఘాదుమా! విశ్వాసఘాతుకా! భ్రష్టాగ్రేసరచక్రవర్తీ! నిష్ఠురా!

ఉ॥ అన్నవిహీనులౌ జనుల నన్నసమృద్ధులఁ జేసి సత్వసం
పన్నుల సన్నుతించి మహిపాలకతోడను మైత్రిమై దురా
పన్నుల భీతిఁదీర్చి పరపాలురు మిక్కుటమైన పన్నులం
గ్రన్నన దీసి యెల్లరను గష్టనివృత్తులఁ జేయఁగావలెన్॥

ఇట్లు రాజ్యంబుల నేలువారు సర్వజనసన్నుతులై దైవము కంటె నెక్కుడుగాఁ జూడఁ బడుదురు. అట్టి మహీపాలుఁడు కాలవశమున స్వర్గస్థుఁడైనను మృతప్రాయులగుదురు యిట్లుగాక కొందఱు,

మ॥ అరయన్ జాలరు ధర్మ కార్యముల గర్వాంధత్వసంప్రాప్తులై
కరుణన్ లేశమునైన లేక ప్రజల గష్టాత్ములం జేయుచున్
బరులన్ బాధలఁ బెట్టుచుండి భువి దుర్మార్గత్వమగ్నాత్ములై॥
ధరణీపాలుర క్రూరచిత్తులగుచున్ దా మేలరే రాజ్యముల్?

అట్టి పుడమిపతులు దుర్గుణాంధులై తామొందెడు స్వల్పసౌఖ్యములకే వీక్షింపుచు నిరంతరము ధనధాన్య సంపన్నుల గృహంబుల దోపించుచు చోరాగ్రేసరులై ప్రజల కెంతయో యవమానంబొనగూర్తురు. అట్టి నిరర్థక రాజనామాన్వితులను జను లనిశంబును దూషించుచు వారెప్పుడు మృత్యుదేవతపాల బడుదురా యని యెదురు చూచుచుందురు.

ప్రవేశము:—విక్రమసింహుఁడు

భీమ—పురుషవర్యా! మీరెచ్చటనుండి యెక్కడంబున నిచ్చటి కరుదెంచిరి? మీరెవ్వరు?

విక్ర—భీమసింగు మహారాజా! మచ్చారిత్రం బతి విచిత్రంబు.

తే॥ గీ॥ జయపురిని క్షత్రియుండనై జనన మొంది
యస్త్రశస్త్రాది విద్యల నన్ని నేర్చి
బొట్టకోసమై యాజయపురిని వీడి
చక్రవర్తిసిఁ గొల్వంగఁ జనితి నచట॥

ల్లగలదు. ఔరా! రసపుత్రస్త్రీలకు మానభంగంబు చేస్తూరనుగా? వారియెడ మానభంగింబుఁ దలపెట్టుట మండుచున్న దావానల జ్వాలలను బిగియారఁ గౌగిలింప డాయంజనుట గాదా.

(తెరలో)

ఉ॥ దక్షిణదిక్కు కుడ్యములు ధారుణిఁ గూలఁ దొడంగె శాత్రవా
ధ్యక్షులు కోటగోడఁ బ్రయాసముతో నెగబ్రాకు చుండి రా
దక్షిణ దిక్కుకుడ్యములఁ దాఁ గతిధీరతఁ గాచు భీమహా
ధ్యక్షుమ సంగరంబున విహార మొనర్చుట లే దదేలొకో?

భీమ—(ఆలకించి) ఏమీ! దక్షిణదిక్కు!! ప్రాకారంబులు సంరక్షించుచున్న నన్నుఁ గానక సైనికులిట్లు బలుకుచుండిరి. నే లేకుండుటఁ జూచి యాతురుష్కులు ప్రాకారంబులమాపు మాపఁ గడంగిరి. ఓరోరి తురుష్క సైనికులారా! యిదియే వచ్చుచుంటిని. ఇఁక మీ ప్రయత్నములు సాగవుసుమా. (అనికత్తినెత్తి క్రింద వైచి నిర్విణ్ణుండై)

చ॥ బలరిపుమస్తకంబుల సభస్థలిపై కెగయంగ కంధరం
బులఁ దెగ వ్రేయుచో నయినఁ బోరున మత్తగజాళి తుండముల్
దలఁపడి కోయుచో నయినఁ దగ్గదొకించుక యేని మన్భుజా
బలమది యిప్పడిట్లు కరవాలము నెత్తఁగఁ జాలదయ్యె నీ!
ఇవ్విధి మదీయదోర్బలం బెల్లఁ దరిగెనా! లేక

చ॥ సమరమునందు శాత్రవులఁ జక్కగ నుగ్గొనర్పకిట్లు డెం
దమున మదార్దొసంగతిని దల్చుచు మిన్నక కూరుచుంటి నీ
సమయమునందు గాన "నికఁ జాలు యశో" స్సనివేగ ఖడ్గర
త్నమ నను వీడ నెంచితివె? దాసునితప్పులు కావు మిత్తరిన్.

(కూర్చుండును)

దక్షిణావైపు ప్రాకారంబులఁ గూల్పఁబడలఁబడెఁ. అచ్చట నిలు
పఁబడిన తూరాగ్నిసమూహము జేరంకో యందు లేకపోవుటచే
శాత్రవసైన్యంబు దూరి దలఁబడి కోటలోఁ దగ్ధభాగంబుల
నాక్రమించెను. ఇత్తెఱంగంతయు నవలోకించి భవత్పు
త్రులు మహాసాహసింపఁ అగ్నియాస్త్రంబులైన సూక్ష్మములపై
నుంచి ధనుర్విద్యాకౌశల్యము సార్థకంబగునట్లుగాఁ గురుస్యె-
సైన్యనాయకుల నెల్లఁ గృతాంతు నికేతనంబున కంపి తుదకు
సహస్రంబు లనేకస్థానంబులఁ గూలుటచే గ్రిందికి లంఘించి
కత్తియుఁ బూని శత్రువీరుల ననేకుల ద్రుంచి తామును
కీర్తిశేషులైరి.

భీమ — హా! పుత్రరత్నములారా!

మ॥ జననాథాగ్రణి బ్బాద శాత్రవకులశ్ సంగ్రామరంగంబునన్
తనువుల్ బాసిరి మీ పవిత్రపురని స్వాతంత్ర్యమును నిల్పంగ; నా
కు నితాంతప్రియుఁడైన తమ్ము నొకనిన్ క్షోణిస్థలిన్ స్వామి మా
ననిశంబున్ ఘనదుఃఖసింధువున నాహా ముంచె చేనాద్భియున్॥

హా! వరతనూజులారా! తుదకు సంగరము మీ భంగపాటునకే
సాఘటించినదా! నిత్యము భిక్షాటనంబు సల్పి జీవించు నేగర్భదరిద్రుడు
నిశ్చైన జనించిన నిట్టి రణమరణంబు నొందకుండురుగదా! అష్టైశ్వర్యం
బులుఁ గలవారలింట జన్మించి యల్పాయువు లయిన నేమి ప్రయోజ
నము? జనని జనకుల కిట్టి పుత్రశోకం బిచుట కేగదా.

చ॥ కనుపెంచు బిడ్డలం గని యకాలపు మృత్యువువాతఁద్రోయఁగాఁ
గడఁగి మిమున్ రణంబున దగన్ రిపులన్ వధియింపఁ బంపితిన్
జడుఁడ శ్వపాకుఁడన్ సుతుల చావునుగోరిన పాపకర్ముఁడన్
కొడుకులు! నాపయిన్ మిగులఁ గోపముఁ బూనకుఁడయ్య వేఁడెదన్।

హా! పతంగవంశోద్ధారకులారా! నవమాసములు మోసి కని యెంతయో శ్రద్ధతోఁ బెంచిన మీజననియొక్క శోకానల మెట్లార్పఁ గలవాఁడను?

శూర — మహారాజా! ఇన్నియు నెఱింగిన మీరే యిట్లు బేలలై వాపోయిన నింక లోకంబున నిత్యులైన తల్లిదండ్రులవిషయమై యేమి చెప్పఁగలను.

భీమ — శూరసింగ్జీ! తదనంతర మేమైనది?

శూర — తదనంతర మో దేవా! ఇట్లు పదునాలుగురు నొక్కసారి మడయుట వీక్షించి శిథిలశేషంబులైన ప్రాకారంబుల భూమి చదరంబులఁ జేసి కోటలోఁ బ్రవేశింప సమకట్టు ప్రతిపక్ష సైన్యంబులఁ గని రసపుత్రసైన్యనాయకుండగు దుర్గసింగత్యంత కోపావేశంబున మండిపడుచు నిశితాసిపత్రంబును గిఱ్ఱుగిఱ్ఱున ద్రిప్పుచుఁ దనసైన్యంబుతోఁ దురుష్కసైన్యంబులపైఁ జెలరేగి యొక్కొక్క బాణపుంజంబునఁ బెక్కుమందిని దెగవ్రేయుచు శస్త్రాస్త్రవిద్యాపారంగతను వెల్లడిచేయుచుండ మ్లేచ్ఛసైన్యనాయకుండగు హాసనల్లీఖానుఁడు తనసైన్యముల నొక్కమ్మడిని రసపుత్రవీరుల నెదుర్కొన నాజ్ఞనిచ్చి శిథిలప్రాకారరక్షకులైన రసపుత్రుల నెల్ల దునుమాడి మనదుర్గసింగును గూడ స్వర్గమున కంపెను.

భీమ — ఏమీ! రసపుత్రయోధుల దురదృష్టము! తలపడినవారిలో నొక్కఁడైనను గడచిరాకుండెను! తరువాత, తరువాత.

శూర — అనంతర మో ప్రభూ! దుర్గసింగు స్వర్గస్థుఁడౌటఁ గని రణజిత్ సింగు తనసైన్యంబులతో నొక్కపెట్టునఁ దురుష్కుల నెదుర్కొని వివిధగతుల దునుమాడుచు తననామంబును సార్థకపఱచుకొనుటఁ గాంచి రసపుత్రయోధులు శిథిలంబులైన ప్రాకా

ఖడ్గము యొక్క ప్రచండకాంతులచే నావరింపఁబడిన దేహముతో మధ్యందినమార్తాండునువలెఁ బ్రకాశించుచున్న రజపుత్రయోధాగ్రేసరుని నిశ్చలపద్మనేత్రంబులతో నవలోకించుచుండిరి. అంత నాతురుష్కసేనాపతి ప్రోద్బల పూరితుండై రజపుత్రయోధుని శిరస్సునకుఁ దనవాడికత్తిని గురిచూపి యావచ్ఛక్తితో నొక్కదెబ్బగొట్టెను. ఆదెబ్బతో రజపుత్రుని పని దీరిపోవునని తురుష్కులెల్లరు నత్యంతసంతోషాక్రాంత స్వాంతులై "శహబాస్! శహబాష్" అని కేకలు వేయసాగిరి. రజపుత్రులు ముకుళీభూతముఖాంబుజాతులై యుండ మన రజపుత్రయోధుండా దెబ్బఁదప్పించుకొని మఱల నాతురుష్కుని తనఖడ్గంబుచేఁ గొట్టెను. ఆదెబ్బతో నాతురకని కృతాంతు నిశాంతంబునకరిగియుండవలసినది కాని యాతని శిరస్త్రాణమునకుఁ దగులుటచే మన రజపుత్రుని కరవాలంబు రెండు తునక లయ్యెను.

భీమ— ఆహా! మోసము సంభవించినదే! పిదప నేమైనది?

శూర— పిదప నోరాజా! మనరజపుత్రయోధుం డింకొక యాయుధంబుఁ గానమిని నా కిరాతకతురుష్కుండును నిరాయుధుండైయున్న మన రజపుత్రుని శిరచ్ఛేదంబుచే వధేచ్ఛదనం బొనరించి సంగరక్షోణీతలంబునకు బలి నిడెను.

భీమ— హా! శూరాగ్రేసరా! రణమల్ సింగ్! వయోవృద్ధుండవైన నిన్ను తుదకు నిరాయుధుండవై సమరభూమిని వధింప బడితివి గదా! శూరసింగ్! అంతట నేమైనది.

శూర— దేవా! అంత నారజపుత్రుండు గూలిన జయశబ్దంబులతో దురుష్కులు మఱలఁ బ్రాకారంబులఁ గూల్ప నుద్యమించుచుండిరి. నన్ను బాదూల్ సింగు మీరచ్చటనుండిరో యరసి రమ్మని పుత్తెంచెను.

సీ॥ దేదీప్యమానమందిరవాసినీ! నీవు
చీకటి గుహలలోఁ జేరు టెట్లొ?
మృదులశయ్యలపైన నిదురఁ జెందెడు నీవు
రాళ్ళ చిప్పలపైన మెలయు టెట్లొ?
హిమకరకిరణజాలములు నిల్చెడు నీవు
ఘోరానలంబున గ్రుంగు టెట్లొ?
యనిశంబు నాకు నర్ధాంగివౌ నీవు నన్
విడనాడి కడువడి వెడలు టెట్లొ

తే॥ గీ॥ సమదశాత్రవకళంక సంకమును మున్న
పుడమి నే నియమముల నొంది యడలుచుండ
ముందుగా నీవు పోయి యాముష్మికంబు
నొంది సౌఖ్యంబు లందుచు నుండు టెట్లొ?॥

పద్మి— నాథా! సకల మెఱింగిన మీరలే యిట్లు విశిష్టప్రాజ్ఞులవలెఁ బల్కుచుండ నే నేమి పేర్కొనఁగలను? నిశ్చలత్వం బొందిన నా మానసంబును గ్రమ్మఱఁ జలింపఁ జేయకుండునట్లు ప్రార్థింపుచున్నదాన. ఇఁక మూకీభూమ్యంతరనిర్మితంబులగు గుహలలోఁ జేర ననుజ్ఞనిండు. కాలంబతిక్రమించుచున్నది. వైరులు దుర్గంబునఁ బ్రవేశించిరేని మాకు ప్రమాదము సంభవించును.

భీమ— ప్రేయసీ! ఈ ఖలుం డిందులకు మాత్రము సిద్ధుండై యున్నాఁడు.

పద్మి— మనోహరా! నమస్కారములు (పాదములపైబడి లేచును)
(పద్మిని మొదలగు స్త్రీలెల్లఱు నిబద్ధాంజలులై)

